# ఆగష్టు - 24 పిరియడ్లు

| వ/నెం | తేది | విషయం | |
|---|---|---|---|
| 1. | 1.8.11 | జానపదకళలు | యక్షగానం |
| 2. | 2.8.11 | తోలుబొమ్మలాట | (జానపద కళలు) |
| 3. | 3.8.11 | బుర్రకధ | (జానపద కళలు) |
| 4. | 4.8.11 | హరికధ | (జానపద కళలు) |
| 5. | 5.8.11 | కోలాటం | (జానపద కళలు) |
| 6. | 6.8.11 | పులివేషం | (జానపద కళలు) |
| 7. | 7.8.11 | వ్యాకరణాంశాలు | విభక్తి ప్రత్యయాలు |
| 8. | 8.8.11 | ఎసైన్‌మెంట్ | జానపద కళలు |
| 9. | 9.8.11 | ఎసైన్‌మెంట్ | జానపద కళలు |
| 10. | 10.8.11 | నన్నయభట్టు | పరిచయం |
| 11. | 11.8.11 | నన్నయభట్టు | రచనలు |
| 12. | 12.8.11 | నన్నయభట్టు | భారతరచనకు శ్రీకారం |
| 13. | 13.8.11 | నన్నయభట్టు | శబ్దశాసనుడు |
| 14. | 17.8.11 | నన్నయభట్టు | ఆదికవి |
| 15. | 18.8.11 | నన్నయభట్టు | భారతకధలు |
| 16. | 19.8.11 | నన్నయభట్టు | 18 పర్వాలు |
| 17. | 20.8.11 | నన్నయభట్టు | పితృదేవోభవ |
| 18. | 22.8.11 | నన్నయభట్టు | భీష్ముడు |
| 19. | 24.8.11 | నన్నయభట్టు | ఆచార్యదేవోభవ |
| 20. | 25.8.11 | నన్నయభట్టు | ఉదంకుడు |
| 21. | 26.8.11 | నన్నయభారతం | సూక్తులు |
| 22. | 27.8.11 | తల్లిదండ్రుల యడల ప్రేమ | |
| 23. | 29.8.11 | నన్నయభట్టు | ఉపకారం |
| 24. | 30.8.11 | నన్నయభట్టు | సత్యం - కోపం |

# LESSON PLAN

| | | | | | |
|---|---|---|---|---|---|
| Period No | : | 02 | Name of the Lesson | : | జానపదకళలు (గద్యం) |
| Lesson No | : | 07 | Class | : | VI |
| Medium | : | English | Subject | : | Telugu |
| Method | : | Question and answer method | Month : August | | |
| Teaching Aids | - | Charts | Sub Topic | - | యక్షగానం |

## సామాన్య ఉద్దేశ్యములు :-

**విషయ జ్ఞానము** :- ఈ పాఠం 'జానపద కళలు' నందు కవులు లేకపోయినను పల్లెల్లో జానపదులు కల్పించుకునే కళలను గూర్చి జ్ఞానాన్ని విద్యార్థులు పొందుదురు.

**భాషాజ్ఞానము** :- అర్థమగు సంధులు, సమాసాలు, వ్యతిరేకపదాలు వ్యాకరణాంశాల ద్వారా భాషాజ్ఞానాన్ని కలిగి ఉందురు.

**సాహిత్య జ్ఞానము** :- విద్యార్థులు జానపద కళలను సరళమైన శైలిలో ఉండుట చేత అతి సులువుగా అర్థం చేసుకొని సాహిత్య జ్ఞానాన్ని పొందుదురు.

## ప్రత్యేక ఉద్దేశ్యములు :- లక్ష్యాలు - స్పష్టీకరణములు

1. **జ్ఞానము** :- జానపద కళలు పాఠం ద్వారా విద్యార్థులు జ్ఞానాన్ని పొందుదురు.

   **జ్ఞాప్తికి తెచ్చుకొనుట** :- జానపద కళలు వల్ల పల్లెల్లో ఉండే ప్రజలు వారికి ఈ కళలు ఆహారము, నీరు తో సమానంగా విద్యార్థులు జ్ఞాప్తికి తెచ్చుకొందురు.

   **గుర్తించుట** :- జానపద కళల వల్ల పల్లెల్లో ఉన్న సన్నిహిత సంబంధాలను విద్యార్థులు గుర్తిస్తారు.

2. **అవగాహన** :- జానపద కళలు పాఠం ద్వారా విద్యార్థులు పొందిన జ్ఞానం ద్వారా అవగాహనను కలిగి ఉంటారు. భావానుగుణమైన స్వరభేదంతో మాట్లాడతారు.

   **వివరించుట** :- జానపద కళలు పాఠం ద్వారా వివిధ రకాలైన కళలను వివరిస్తారు.

3. **వినియోగం** :- జానపద కళలు పాఠం ద్వారా సందర్భోచితంగా కళలను వినియోగించుకొందురు.

4. **నైపుణ్యం** :- 'యక్షగానం' ను విద్యార్థులు నేర్చుకొని నైపుణ్యాన్ని కలిగి ఉందురు.

   **పరిశీలన గ్రంథం** :- సాహిత్య శిల్ప సమీక్ష పింగళ. లక్ష్మీకాంతం

| విషయ విశ్లేషణ | ఉపాధ్యాయుని కృత్యములు | విద్యార్థి కృత్యములు | బోదనోపకరణాలు | పద్ధతి | మూల్యాంకనము |
|---|---|---|---|---|---|
| ఉమ్మభీకరణము:-<br>పూర్వజ్ఞానపరి<br>శీలనకోసం విద్యార్థులను<br>కొన్ని ప్రశ్నలు అడుగుట<br>జరుగును. పాఠ్యాంశాల<br>యొక్కపేరును<br>వారి నోటి నుండి రాబట్టుట .<br>జరుగును. | 1. పల్లెటూరిలో ఉన్నవారికి ఏమందుము ?<br>2. ఆప్రజలను ఏమని పిలువ వచ్చును?<br>3. మరీ దూరప్రాంతాలలో అప్పులతో ఉండే వారి ఏమందురు.<br>4. ఒకరు ఒక పాట పాడిన, బొమ్మగీసిన వారిలో ఏమి ఉంది అంటారు?<br><br>ఈ రోజు మనము 'జానపద కళలు' అను పాఠం చెప్పుకుందాం. | పల్లెప్రజలు<br>జానపదులు<br>అడవిప్రజలు కోయవారు<br>కళ ఉంది అందుము<br><br>"జానపద కళలు"<br> | | ప్ర<br>శ్నో<br>త్త<br><br>ర<br>ప<br>ద్ధ<br>తి | 1. కళ అంటే ఏమిటి?<br><br>2. జానపద<br>కళ అంటే<br>ఏమిటి |
| శీర్షికా ప్రకటన :-<br><br>ఉన్న ప్రజలను ఆవిధంగా<br>పిలుస్తారు. | జానపదం అంటే పల్లెటూరులో ఉన్న జనం. జానపదం నుండి పుట్టినది జానపదం. జనపదమంటే జనులు ఉండే చోటు అంటే ఇప్పటి పల్లెటూరులో పల్లెల్లో ప్రజలు ప్రదర్శించే కళారూపాలను జానపదకళలు అంటాము. పల్లెటూరులలోనేకాకుండా దూరంగా అడవి ప్రాంతాలలో అనేక మంది నివసిస్తూ ఉంటారు. వారికి సరియైన అలవాట్లు కూడా తెలియదు. ఏవిధంగా నివసించాలో కూడా తెలియదు. ప్రజలు తమ ఇంటి వద్దనే ఉండి చిన్న చిన్న కళారూపాలను రూపొందించి వాటి ద్వారా కొద్దిపాటి ధనాన్ని సంపాదించుకుంటున్నారు.ఆ కళా రూపాలవల్ల ఇతరులకు వారికి మనో వికాసం, ఆనందాన్ని పొందుతున్నారు. | | జానపదం - పక్షి<br>వినోదం - ఆనందం | | 3. జానపద<br>కళల వల్ల<br>మనకు ఏమి<br>కలుగుతుంది? |
| | 1. జానపదం అంటే ఏమిటి ?<br>2. జానపదం ఎలా పుట్టింది ?<br>3. పల్లెప్రజలు ప్రదర్శించే కళారూపాలను ఏమంటాము?<br>మానవులకు శరీరానికి ఆహారాము, నీరు ఎంత అవసరమో వినోదం కూడా అంతే అవసరం. అది జానపద కళల ద్వారా సాధ్యమౌతుంది. | జనులు ఉండే చోటు<br>జనపదంలో నుండి<br>జానపద కళలు | జక్కుల - యక్షులు<br>ఓగిరము - ఆహారము | | 4. పల్లెటూరులలో<br>ఉండేవానిని<br>ఏమందుము? |
| ఉపశీర్షిక :-<br>యక్షగానం<br><br>విద్యార్థుల మౌనపఠనం | జానపద కళలలో యక్షగానం చాలా ప్రాచీనమైనది. దానిని జక్కుల వారు ప్రదర్శించే వారు. ఇది అన్ని ప్రాంతాలలో అమలులో లేదు. జక్కు అనే మాట 'యక్ష' అనే పదం నుండి ఏర్పడిందని అంటారు. అందువల్ల జక్కులు పాడే గానం యక్షగానం అందురు. | <br>జానపదుల యొక్క కళలు | జానపద కళలు-<br><br>షష్టీ తత్పురుష | | 5. జక్కుల<br>వారు పాడే<br>పాటలను<br>ఏమందుము? |

| విషయ విశ్లేషణ | ఉపాధ్యాయుని కృత్యములు | విద్యార్థి కృత్యములు | బోధనోపకరణాలు | పద్ధతి | మూల్యాంకనము |
|---|---|---|---|---|---|
| విద్యార్థుల ప్రకాశపఠనం | 1. ప్రాచీనమైన కళ ఏమిటి?<br>2. యక్ష గానాన్ని ఎవరు ప్రదర్శించేవారు? | యక్షగానం<br>జక్కులవారు | ప్రాచీనం . నవీనం | | |
| విద్యార్థుల - ప్రవర్తనలో వచ్చే మార్పు :- | 1. ప్రతి విద్యార్థిలో ఏదో ఒక కళ ఉంటుంది. కొంతమంది పాడగలరు, ఆకళలను అభివృద్ధి చేసుకుందురు. కొందమంది నాట్యం చేయగలరు. కొంత మంది చిత్రాలు గీయగలరు. | | | | |
| ఇంటిపని : | 1. జానపద కళలు అంటే ఏమిటి?<br>2. యక్షగానం అంటే ఏమిటి? ఎవరు యక్షగానం చేస్తారు? | | | | |

# LESSON PLAN

| | | | | | |
|---|---|---|---|---|---|
| Period No | : | 02 | Name of the Lesson | : | జానపదకళలు (గద్యం) |
| Lesson No | : | 07 | Class | : | VI |
| Medium | : | English | Subject | : | Telugu |
| Method | : | Question and answer method | Teaching Aids charts pictures | | |
| Sub Topic | - | తోలుబొమ్మలాట | | | |

**సామాన్య ఉద్దేశ్యములు :-**

విషయ జ్ఞానం :- తోలు బొమ్మలాట పాఠ్యభాగం ద్వారా విద్యార్ధులు కవి ఏవిధముగా పల్లెల్లో నివసించే ప్రజల అలవాట్లను చెప్పిన విధానాన్ని గూర్చి జ్ఞానాన్ని పొందుదురు.

**భాషా జ్ఞానము :-** జానపదకళలు పాఠం ద్వారా పూర్వము ఉన్న పరిస్థితులను కవి స్పష్టముగా చెప్తాడు. విద్యార్ధులు గద్యంలో అర్ధమగు పదాలను, వ్యాకరణాంశముల ద్వారా భాషాజ్ఞానాన్ని పొందుదురు.

సాహిత్య జ్ఞానుము :- తోలుబొమ్మలాట పాఠం ద్వారా విద్యార్ధులు అన్ని విషయాలను సులువుగా అర్ధం చేసుకుని సాహిత్య జ్ఞానాన్ని పొందుదురు.

**ప్రత్యేక ఉద్దేశ్యములు :- లక్ష్యాలు - స్పష్టీకరణములు :-**

**జ్ఞానము** :- 'తోలుబొమ్మలాట' పాఠం ద్వారా విద్యార్ధులు జ్ఞానాన్ని పొందుదురు.

**జ్ఞాప్తికి తెచ్చుకొనుట** :- తోలుబొమ్మలాట పాఠం వల్ల విద్యార్ధులు కళను ప్రదర్శించుట ఎంతో కష్టం అని జ్ఞాప్తికి తెచ్చుకొందురు.

**గుర్తించుట** :- తోలుబొమ్మలాట పాఠం ద్వారా విద్యార్ధులు రకరకాల బొమ్మలను గుర్తిస్తారు.

**అవగాహన** :- తోలుబొమ్మలాట ద్వారా విద్యార్ధుల జీవితానికి కావలసిన విషయాలను అవగాహన చేసుకొందురు.

**నైపుణ్యము** :- తోలుబొమ్మలను విద్యార్ధులు తయారుచేస్తారు.

**పరిశీలనా గ్రంథం** :- సాహిత్య శిల్ప సమీక్ష - పింగళి. లక్ష్మీ కాంతం.

| విషయ విశ్లేషణ | ఉపాధ్యాయుని కృత్యములు | విద్యార్థి కృత్యములు | బోదనోపకరణాలు | పద్ధతి | మూల్యాంకనము |
|---|---|---|---|---|---|
| ఉన్ముఖీకరణము:-<br><br>పూర్వజ్ఞాన పరిశీలన కోసం విద్యార్థులను కొన్ని ప్రశ్నలను అడుగుట జరుగును. వారిజవాబుల ద్వారా పాఠ్యాంశము యొక్క పేరును రాబట్టుట జరుగును. | 1. జానపద కళలు అంటే ఏమిటి?<br><br>2. తెర  ఉండి, దాని వెనుక మనుషులుండి ముందా బొమ్మలను మాత్రమే ఆడిస్తే దానిని ఏమంటారు?<br><br>ఈ రోజు మనము జానపదకళలలో తోలుబొమ్మలు అను పాఠం చెప్పుకుందాము | పల్లెల్లో ఉండేవారు రకరకాల తయారు చేయుట<br>తోలుబొమ్మలాట | బొమ్మలు<br><br>అర్థం :-<br>బృందం - సమూహం<br>సజీవంగా- ప్రాణంత<br>ప్రేక్షకులు - చూసేవాళ్లు | ప్రశ్నోత్తర పద్ధతి | 1.తోలుబొమ్మలాట ఎక్కడ ప్రసిద్ధి?<br><br>2. ఏ జిల్లాలో ఈ ఆటలు ప్రసిద్ధి? |
| శీర్షికా ప్రకటనము :- | "జానపద కళలలో తోలుబొమ్మలాట చాలా గొప్పది. మన రాష్ట్రంలో తూర్పుగోదావరి జిల్లా దీనికి ప్రసిద్ధి చెందింది. ఈ ఆటకు ఊరు ఆరుబయట వేదికైన రాత్రివేళలో ప్రారంభించి తెల్లవారేవరకు ఆడతారు . మూడువైపుల మూసి ఉన్న పందిరి వేస్తారు. నాలుగోవైపు ముందువైపు తెల్లని తెరలాంట పల్చనైన బట్ట కడతారు. | | ప్రకృతి - వికృతి<br>రూపు -రూపము<br>రాత్రి - రాతిరి | | 3. ఆరుబయట ఆడు ఆట ఏమిటి? |
| విద్యార్థుల ప్రకాశ పఠనం:- | రకరకాల బొమ్మలు, రాజులు, రాక్షసులు, పిల్లలు, తల్లులు పసికందులు ఈ విధంగా చక్కగా సౌందర్యంగా బొమ్మలను అలంకరించి వాటిని ఆడిస్తూ ఉంటారు. ఉదా॥ దశావతారం సినిమాలో కూడా తోలుబొమ్మలను చూపించడం జరిగింది.<br>1. తూర్పుగోదావరి జిల్లాల్లో ప్రసిద్ధి చెందిన కళ ఏమిటి?<br><br>2. ఏ సమయం నుండి ఏ సమయం వరకు ఉండును?<br>3. తోలు బొమ్మలాటకు ఏ విధంగా పందిరివేస్తారు? | తోలుబొమ్మలాట<br><br>రాత్రి నుండి పగలు వరకు<br>మూడు వైపుల మూసివున్న పందిరి వేస్తారు |  | | 4.తోలుబొమ్మలను ఏవిధంగా ఆడిస్తారు? |
| ఉపశీర్షిక తోలుబొమ్మలాట | పూర్వం ఈ ఆటలాడేటప్పుడు తెరవెనుక ఆముదపు దీపాలు వెలిగించేవారు. ఎందుకు అలా పెడతారు అంటే కాంతి తెరపై పడి ముందు వైపుకు వెలుతురులో తోలుబొమ్మలు చక్కగా ఆటలు ఆడుతున్నట్లు కనిపిస్తాయి. తరువాత పెట్రోమాక్స్ దీపాలు, విద్యుత్ దీపాలు వచ్చాయి. ఈ దీపాల కాంతివల్ల చీకటిలో కూర్చున్న ప్రేక్షకులకు తోలుబొమ్మలు సజీవంగా ఉన్నట్లు కనబడతాయి. | | | | 5. తెరవెనుక ఏమి దీపాలు వెలిగిస్తారు? |

| విషయ విశ్లేషణ | ఉపాధ్యాయుని కృత్యములు | విద్యార్థి కృత్యములు | బోధనోపకరణాలు | పద్ధతి | మూల్యాంకనము |
|---|---|---|---|---|---|
| | 1. తెరవెనుక ఏమి పెడతారు?<br>2. తోలుబొమ్మలు ఏవిధంగా కాంతిలో కనిపిస్తాయి?<br>3. ప్రస్తుతం ఎటువంటి దీపాలు వచ్చాయి? | ఆముదపు దీపాలు<br>సజీవంగా వున్నట్లు కనిపిస్తాయి<br>పెట్రోమెక్స్, విద్యుత్ దీపాలు |  |  | |
| విద్యార్థుల మౌన పఠనం | పురుష పాత్రల వెనుక మగవారు, స్త్రీ పాత్రల వెనుక ఆడవారు ఉండి పాత్రలను అనుగుణంగా మాట్లాడతారు. రామాయణ భారత కథలను ప్రదర్శిస్తుండగా ప్రేక్షకులు నిద్రపోకుండా ఉండటానికి ఆట మధ్యలో హాస్యగాళ్ళు అయిన జుట్టు పోలిగాడు బంగారక్క, కేతగాడు పాల్గొని ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తారు. | | | | |
| | 1. బొమ్మలాటలో ఏ కథలను ప్రదర్శిస్తూ ఉంటారు?<br>2. ప్రేక్షకులు నిద్రపోకుండా ఉండటానికి ఏమి చేస్తారు?<br>3. హస్యగాళ్ళ పేర్లు ఏమిటి? | రామాయణం, భారతం<br>హాస్యగాళ్ళు నవ్విస్తుంటారు<br>జుట్టపోలిగాడు, బంగారక్క, కోతిగాడు | | | |
| | ఈ బొమ్మలను తెరమీద సులభంగా ఆడించేందుకు సన్నటి వెదురు బద్దలను బొమ్మల మధ్య కడతారు. బొమ్మల సంభాషణకు తగినట్లుగా ఆడించాలంటే ఆ వెదురు బద్దే ఆచారం. ఆ బద్ద సహాయంతో బొమ్మలను అటు ఇటు తిప్పుతూ ఆడిస్తారు. | | | | |
| | 1. విద్యార్థులుగా మీరు దేని పై ఇష్టాన్ని చూపుతారు?<br>2. ఈ బొమ్మలను ఏ విధంగా చేస్తారు? | బొమ్మల పై<br>వెదురు బద్దలతో | | | |
| | ముఖ్యంగా ఈ బొమ్మలను తయారుచేయడానికి గుర్తించడానికి వీలుగా ఉండే రాముడు, కృష్ణుడు సీత వంటి ఫవిత్రమైన పాత్రలకు ఒక రకమైన చర్మాన్ని, దుష్ట పాత్రలకు వేరే రకమైన చర్మాన్ని ఉపయోగించేవారు. ఈ తోలు బొమ్మలాటలు ఆడేవారు " దేశదిమ్మరులు". వీరు దేశమంతా తిరుగుతూ ప్రదర్శనలు ఇస్తూ ఉంటారు. రామాయణ, మహాభారతాలకు సంబంధించిన ప్రదర్శనలే ఎక్కువగా ఉంటాయి. ప్రస్తుతం ఈ జానపద కళ కనుమరుగయింది. | | | | |
| | 1. అందంగా ఎవరు (పాత్రలు) కనబడతారు?<br>2. దుష్టపాత్రలు ఏవిధంగా ఉంటాయి?<br>3. తోలుబొమ్మలాటలు ఆడేవారిని ఏమందుము?<br>4. ఈ తోలుబొమ్మలాటలో ఏ అంశాలను గూర్చి ప్రదర్విస్తుంటారు? | రాముడు, సీత, కృష్ణుడు<br>రాక్షసులు<br>దేశదిమ్మరాలు<br>రామాయణం, మహోభుతరతం, | | | |
| విద్యార్థుల ప్రవర్తనలో మార్పు | తోలుబొమ్మలాటలు పాఠం ద్వారా విద్యార్థులు పూర్వ గాధలను స్పష్టముగా తెలుసుకుందురు. | | | | |
| నియోజనం :- | 1. తూర్పుగోదావరి జిల్లాలో ప్రసిద్ధమైన ఆటను గూర్చి వ్రాయుము?<br>2. తోలుబొమ్మలాటలో ఎటువంటి అంశాలను ప్రదర్శిస్తుంటారు? | | | | |

# LESSON PLAN

| | | | | | |
|---|---|---|---|---|---|
| Period No | : | 02 | Name of the Lesson | : | జానపదకళలు (గద్యం) |
| Lesson No | : | 07 | Class | : | VI |
| Medium | : | English | Subject | : | Telugu |
| Method | : | Question and answer method | | | |
| Teaching Aids | - | Chart Sub Topic - బుర్ర కథ | | | |

**సామాన్య ఉద్దేశ్యములు :-**

**విషయ జ్ఞానం :-** జానపద కళలు పాఠం ద్వారా బుర్ర కథను కవి ఏ విధంగా ప్రదర్శింప చేస్తారు దాని ద్వారా విద్యార్థులు జ్ఞానాన్ని పొందుదురు. విద్యార్థులు బుర్రకథ నేర్చుకోగలరు.

**భాషాజ్ఞానం :-** ఈ పాఠం ద్వారా విద్యార్థులు సులువుగా భాషా జ్ఞానాన్ని కలిగి ఉందురు.

**సాహిత్య జ్ఞానం :-** విద్యార్థులు ఈ పాఠం ద్వారా సాహిత్య వేత్తలకు గౌరవభావం చూపుతారు. ఇతర భాషలకై మరియు సాహిత్య కృషికి ప్రోత్సాహం కలిగి ఉందురు.

**ప్రత్యేక ఉద్దేశ్యములు స్పష్టీకరణములు :-**

జ్ఞానం :- జానపదకళలు పాఠంలో బుర్ర కథ ద్వారా ఇతిహాసాలు అయిన రామాయణం, భారతం, భాగవత కథల ద్వారా లోక జ్ఞానాన్ని విద్యార్థులు పొందుతారు.

జ్ఞప్తికి తెచ్చుకొనుట :- బుర్ర కథలో వీరగాధలను చెప్పుట విద్యార్థులు జ్ఞాప్తికి తెచ్చుకొందురు.

గుర్తించుట :- బుర్ర కథను ముగ్గురు వ్యక్తులు మాత్రమే ప్రదర్శన ఇస్తారని విద్యార్థులు గుర్తిస్తారు.

అవగాహన :- బుర్ర కథ ద్వారా విద్యార్థులు అవగాహన శక్తి కలిగించుకుందురు.

భేదాలు తెల్పుట :- బుర్ర కథ ద్వారా విద్యార్థులు వివిధ రకాలైన భేదాలను గుర్తిస్తారు.

నైపుణ్యం :- ఈ పాఠం ద్వారా బుర్ర కథను ప్రదర్శించెదరు.

వినియోగం :- విద్యార్థులు బుర్ర కథ వల్ల వారా జీవితానికి అవ్వయంచుకొందురు.

| విషయ విశ్లేషణ | ఉపాధ్యాయుని కృత్యములు | విద్యార్థి కృత్యములు | బోదనోపకరణాలు | పద్ధతి మూల్యాంకనము |
|---|---|---|---|---|
| ఉన్ముఖీకరణము :- | | | | |
| | 1. ఒక వ్యక్తికి నృత్యము చేమటం వస్తే ఏమంటాము? | కళ అంటారు | | |
| పూర్వజ్ఞానం పరిశీలన కాసం విద్యార్ధులను కొన్ని ప్రశ్నలు అడుగుట జరుగును. | 2. ఒక వైపున ఒక వ్యక్తి మధ్యలో తంబుర పట్టుకుని మరొక వైపు డప్పు పట్టుకుంటే ఏమంటాం? | బుర్ర కథ | "బుర్ర కథ" | |
| శీర్షికా ప్రకటనము :- | ఈ రోజు మనం 'బుర్ర కథ' అను పాఠం చెప్పుకుందాం. | | | |
| అంశము జానపదకళలు<br><br>పరిశీలనా గ్రంధకం | పాఠ్యభాగం :- బుర్రకథను తంబుర, డక్కీ కథలని వివిధ పేర్లతో పిలుస్తారు. వీటిలో వీరగాథలకు సంబంధించిన కథలే ఎక్కువగా ఉంటాయి. బుర్ర కథ చెప్పడానికి స్త్రీలుగాని, పురుషులుగాని మొత్తం ముగ్గురు వ్యక్తులు ఉండాలి. కథ చెప్పే వానికి ఒకవైపు హాస్యం చెప్పేవాడు, మరోవైపు కథకు అనుగుణంగా వివరణ చెప్పేవాడు ఉంటాడు. మధ్యలో " తంబురా" పట్టుకొని కథకుడు కథ వివరిస్తూ ఉండగా ఇరువైపుల వారు డక్కీలు కొడుతూ సంగీత, సాహిత్య, నృత్య అభినయలతో కథను చెప్తారు. | |  | |
| | 1. బుర్ర కథను ఏ పేర్లతో పిలుస్తారు?<br>2. బుర్ర కథ చెప్పడానికి ఎంతమంది ఉంటారు?<br>3. కథకులు ఏమిచేస్తూ ఉంటారు? | తంబుర, డక్కీ కథలు<br>ముగ్గురు<br>వీరగాథలను చెప్తారు | | |
| విద్యార్థుల ప్రకాశ పఠనం :- | బుర్ర కథ సాధారణంగా " వినరా భారత వీర కుమార విజయం మనదేరా" తందాన, తందాన, తానే తందనాన అంటూ వంతలు పాడుతూ ఉంటారు. బుర్రకథ పితామహుడు అయిన 'నాజర్' పల్నాటి వీరచరిత్రబెంగాల్ కరువు మొదలైన బుర్ర కథలను రచించినాడు. అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీబాయి, బాలచంద్రుడు మొదలైన కథలు ప్రజాదరణ పొందాయి. | | | |
| ఉపశీర్షికా:-<br>బుర్ర కథ | 1. బుర్రకథ పితామహుడు ఎవరు?<br>2. బుర్రకథ వలన మనకు ఏమి కలుగుతుంది? | నాజర్<br>ఆనందము | | |
| విద్యార్థుల మౌన పఠనం :- | బుర్ర కథలో వీరగాథ కథలతో పాటు రామాయణ, భారత కథలను ఎంతో రసవత్తరంగా వర్ణించి చెప్పగలరు. కరుడు కట్టిన ఉగ్రవాదిని అయినా నవ్వించగలరు. అటువంటి నైపుణ్యం వారిలో ఉంటుంది.<br>పురుషుల బుర్ర కథ కాకుండా స్త్రీల బుర్ర కథలు కూడా అన్ని ప్రాంతాలలో ప్రసిద్ధిచెందుతున్నాయి. బుర్రకథను ఏవిధముగా, | | | |

| విషయ విశ్లేషణ | ఉపాధ్యాయుని కృత్యములు | విద్యార్థి కృత్యములు | బోధనోపకరణాలు | పద్ధతి | మూల్యాంకనము |
|---|---|---|---|---|---|
| | 1. బుర్ర కథ వలన మనకు ఏమి కలుగును?<br>వాదుకు ప్రదిర్విస్తున్నారు? | సంతోషము | | | |
| విద్యార్థులు –<br>ప్రవర్తనలో మార్పు :- | 1. ప్రతి విద్యార్థి వారి ఊరిలో బుర్రకథను చూడటం జరిగింది అని చెప్పారు?<br>2. వారు ఆ కళపై ఎక్కువ ఆశక్తిని చూపిస్తున్నారు.<br>3.బుర్ర కథ వలన ఆనందము, ఆహ్లాదము కలుగునని దానిని నేర్చుకొంటామని చెప్తారు. | | | | |
| నియోజనం :- | 1. బుర్ర కథ అంటే ఏమిటి?<br>2. బుర్ర కథలో ఎటువంటి గాధలను తెలియజేస్తారు? | | | | |

# LESSON PLAN

| | | | | |
|---|---|---|---|---|
| Period No | :- | Name of the Lesson | - | జానపద కళలు |
| Lesson No | :- | Sub Topic | - | హరి కధ |
| Unit No | :- | Subject | - | Telugu |
| Date | :- | Class | - | VI |
| Medium | :- | English Method | - | Question and answer method |

**సామాన్య ఉద్దేశ్యములు :-**

**విషయ జ్ఞానము** :- జానపద కళలు పాఠంలో హరి కథ ద్వారా కవి స్పష్ట పరిచిన అంశాల ద్వారా జ్ఞానాన్ని పొందుతారు.

**భాషాజ్ఞానము** :- హరి కథ ద్వారా పూర్వం సంస్కృతం వంటి భాషల పరిచయం ద్వారా భాషాజానాన్ని పొందుతారు.

**సాహిత్య జ్ఞానము** :- హరి కథ ద్వారా పురాణలలోని అనేక కథలు సంస్కృత సంప్రదాయాలను గూర్చిన సాహిత్య జ్ఞానాన్ని విద్యార్థులు పొందుతారు.

**ప్రత్యేక ఉద్దేశ్యములు :- లక్ష్యాలు - స్పష్టీకరణములు**

**జ్ఞానము** :- జానపదకళలు పాఠంలో హరికథను విద్యార్థులు వినుట ద్వారా ఇతిహాసములలో రామాయణం, భారతం నుండి, గురువులపై ఉన్న భక్తిని గూర్చి జ్ఞానాన్ని పొందుదురు.

**జ్ఞాప్తికి తెచ్చుకొనుట** :- హరికధా పురాణం ద్వారా ప్రాచీన కాలంలో ఉన్న కవులను రాజులను వారి పరిపాలనా విభాగాన్ని విద్యార్థులు జ్ఞప్తికి తెచ్చుకుందురు.

గుర్తించుట :- హరికథకులు రకరకాల రంగుల దుస్తులతో అందరిని ఆకర్షిస్తున్నట్టుగా విద్యార్థులు గుర్తిస్తారు.

అవగాహన :- జానపద కళలు పాఠంలో విద్యార్థులు హరికథ ద్వారా పురాణాలే కాకుండా మధ్యమధ్యలో నీతి కథలవల్ల అవగాహనను కలిగి ఉందురు.

వివరించుట :- హరికథ ద్వారా విద్యార్థులు వివిధ అంశాలను వివరిస్తారు.

వినియోగం :- హరికథ వలన విద్యార్థులు మంచి కథలను, కవులను వారి రచనా మాధూర్యాన్ని పునశ్చరణ చేసుకొందురు.

నైపుణ్యం :- హరికథను విద్యార్థులు నేర్పుతో నేర్చుకొందురు.

| విషయ విశ్లేషణ | ఉపాధ్యాయుని కృత్యములు | విద్యార్ధి కృత్యములు | బోదనోపకరణాలు | పద్ధతి | మూల్యాంకనము |
|---|---|---|---|---|---|
| ఉన్ముఖీకరణము:- | 1. మెడలో పూల మాల ధరించి చేతుల్లో చిరుతలు పట్టుకొని | హరికథకుడు | | | |
| పూర్వజ్ఞాన పరిశీలన | ఉండేవారిని ఏమంటాము? | | | | |
| కోసం విద్యార్థులను | 2. హరికథ దేనికి సంభందించినది? | జానపద కళలు | 'హరికథ' | | 1. హరికథ |
| కొన్ని ప్రశ్నలు అడుగుట | ఈ రోజు మనం 'హరి కథ' ను గూర్చి చెప్పుకుందాము. | | | | అంటే ఏమిటి? |
| జరుగును. | | | | | |
| శీర్షికా ప్రకటన | | | దప్పు - తప్పెట | | |
| | 'జానపదళలు' పాఠం నందు 'హరికథ' అనునది చాలా ప్రాముఖ్యత | | | ప్ర | 2. హరికథా విధానము |
| | సంతరించుకుంది.హరికథ అంటే విష్ణు కథ హరి కథలు భక్తికి | | ప్రకృతి - వికృతి | శ్నో | ఏ పద్ధతిలో |
| అంశము | సంబంధించినవి. హరి కథకుడు ఒక్కడే ఉంటాడు. ఇరువైపుల | | భక్తి - బత్తి | త్త | ఉంటుంది? |
| జానపదకళలు | ఒకరు దప్పు కొడుతూ, ఒకరూ హార్మణి వాయిస్తూ, వాయిద్య | | విష్ణు - వెన్నుడు | ర | |
| | సహకారాలు అందిస్తూ ఉంటారు. | | సంధులు | | |
| | 1. హరికథ అంటే ఏమిటి? | విష్ణు కథ | ప్రసిద్ధికెక్కు - ప్రసిద్ధి | ప | 3. హరికథలో ఏ |
| ఉపశీర్షిక | 2.హరికథలో ప్రాధాన్యత దేనికి ఉంది? | భక్తి ప్రధానం | కి-ఎక్కు - ఇకార సంది | ద్ధ | అంశాలు ఉంటాయి? |
| 'హరి కథ' | ఆదిబట్ల నారామణదాసు గారికి "హరికథ పితామహుదని " పేరు ఉన్నది. | | పూలదండ - పూల యొక్క | తి | |
| | ఈ కథ చెప్పేవారిని భగవతార్ అనీ, హరిదాసులని పిలుస్తారు. వీరికి ఇది | | దండ - షష్ఠీ తత్పురుష | | |
| | వంశపారంపర్యంగా కూడా వస్తూ ఉంటుంది. వారు ఆకార్యము నిర్వహిస్తూ | | ఉత్తరీయం - కండువా | | |
| | ఉంటారు. | | | | |
| | 1. హరికథ పితామహుడు ఎవరు? | ఆదిబట్ల. నారాయణదాసు | సమాసములు | |  |
| | 2. కథ చెప్పేవారిని ఏమని పిలువవచ్చు? | భగవతార్,హరిదాసు | | | |
| విద్యార్థుల ప్రకాశ | హరికథ చెప్పేవారు పట్టుపంచె కట్టుకుని, నుదుట నామం, మెడలో పూలదండ, | | పట్టుపంచె - పట్టు | | |
| పఠనం | చేతిలో చిరుతలు, కాళ్లకు గజ్జలు, నడుముకు ఉత్తరీయం బిగించు కొంటారు. | | దైన పంచె వి॥పూ॥క | | |
| | ఇది తప్పకుండా ధరించవలసినవి. | | | | |
| | 1. హరి కథకుడు ఏమి ధరిస్తాడు? | పట్టుపంచె | కథ - గాథ, కథానిక | | |
| | 2. కాళ్ళకు, మెడకి, చేతిలో ఏమి ధరిస్తాడు? | గజ్జలు, పూలదండ, | | | |
| | | చిరుతలు | | | |
| విద్యార్థుల ప్రకాశ | హరికథ చెప్పేటప్పుడు ముందుగా "శ్రీ మద్ర మారమణ గోవిందో హరి" | | | | |
| పఠనం | అని గోవింద కొట్టించి కథ ప్రారంభిస్తారు. ప్రేక్షకులందురూ 'గోవింద' అంటారు. | | | | |
| | హరి కథకు వచ్చినవారు ఎంతో పవిత్రతో దైవ సన్నిధికివచ్చినట్లు వస్తారు. | | | | |

| విషయ విశ్లేషణ | ఉపాధ్యాయుని కృత్యములు | విద్యార్థి కృత్యములు | బోదనోపకరణాలు | పద్ధతి | మూల్యాంకనము |
|---|---|---|---|---|---|
| | హరి కథకుని దైవ  స్వరూపాన్ని చూస్తారు. | |  | | |
| | 1. ప్రేక్షకులు ఏమని స్మరణ చేస్తారు? | 'గోవిందా' | | | |
| | 2. హరి కథ అంటే ఏమని భావిస్తారు? | దైవస్వరూపంగా | | | |
| పున:శ్చరణ | హరి కథకుడు ఎన్నో గంటలపాటు ఒక్కడే అన్ని పాత్రలతో జీవిస్తూ, అభినయం చేస్తూ ప్రేక్షకులు విసుగుచెందకుండా మధ్యమధ్యలో అనేక పిట్ట కథలు చెప్తూ హరి కథాగానం చేస్తూ ఉంటాడు. హరిదాసుడు భారత, రామాయణ భాగవతాలను కథల రూపాలలో అర్థమగు రీతిలో చెప్తూ విపులీకరిస్తూ, భోధిస్తూ ఉంటారు. | | | | |
| | 1. హరి కథకుడు ఎటువంటి కథలను చెప్తాడు? | అనేక పిట్ట కథలు |  | | |
| | 2. పురాణల నుండి ఎక్కువగా ఏమి ప్రదర్శిస్తూఉంటారు? | రామాయణ, భారత, భాగవతాలు | | | |
| విద్యార్థుల ప్రవర్తనలో మార్పు :- | విద్యార్థులు హరి కథలు పురాణగాదలు విని వాటిని నేర్చుకోవాలనే ఆశక్తి కలుగుతుంది. హరిదాసుడు చేయు నాట్యము విద్యార్థులు నేర్చుకుంటారు. | | | | |
| నియోజనం :- | 1. హరి కథ అంటే ఏమిటి? వివరింపుము. | | | | |
| | 2. హరిదాసుడు ఎటువంటి కథలను వివరిస్తాడు? | | | | |
| | పరిశీలనా గ్రంథం – సాహిత్య శిల్ప సమీక్ష – పింగళి లక్ష్మీకాంతం. | | | | |

# LESSON PLAN

| | | | | | |
|---|---|---|---|---|---|
| Period No | : | | Name of the Lesson | : | జానపదకళలు (గద్యం) |
| Lesson No | : | | Class | : | VI |
| Medium | : | English | Subject | : | Telugu |
| Method : Question and answer method | | | Sub Topic | - | కోలాటం |
| Teaching Aids - Charts | | | | | |

**సామాన్య ఉద్దేశ్యములు :-**

**విషయ జ్ఞానము** :- జానపద కళలు పాఠంలో కోలాటం అనే గ్రూపుగా ఉండి రకరకాల విన్యాసాలతో నృత్యాలు చేయిస్తూ విద్యార్థులకు జ్ఞానం కలిగిస్తారు.

**జభాషా జ్ఞానము** :- కోలాటం నందు భాష అతి సులువుగా అర్థమగునట్లు చేయుదురు కోలాటం ద్వారా విద్యార్థులు వినోదాన్ని పొందుదురు.

**సాహిత్య జ్ఞానం** :- భాగవతము నుండి కృష్ణుడు, గోపికలు మధ్య ప్రేమను రాగాన్ని గూర్చి విద్యార్థులు సాహిత్య జ్ఞానాన్ని పొందుదురు.

**ప్రత్యేక ఉద్దేశ్యములు లక్ష్యాలు, స్పష్టీకరణాలు :-**

**జ్ఞానము** :- జానపదకళలు పాఠం నందు కోలాటం నుండి వినోదాన్ని మరియు జ్ఞానాన్ని పొందుదురు.

**జ్ఞప్తికి తెచ్చుకొనుట** :- కోలాటం ద్వారా భాగవతం లో ఉన్న రకరకాల అంశాలను జ్ఞప్తికి తెచ్చుకొందురు.

**గుర్తించుట** :- కోలాటం పాఠం ద్వారా విద్యార్థులు వివిధ ప్రాంతాలలో కోలాటం ప్రసిద్ధి గుర్తు తెచ్చుకొందురు.

**అవగాహన** :- విద్యార్థులు కోలాటం పాఠం ద్వారా నృత్యమును వారి కదలికలను తెలుసుకుంటారు.

**వినియోగం** :- ప్రస్తుత కాలంలో పిల్లలు ఎక్కువ ఆటలకంటే పాటలకంటే చదువుపైనే ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారు. కాబట్టి దీనిపై ఎక్కువ శ్రద్ధ చూపి వినోదాన్ని పొందెదరు.

**నైపుణ్యం** :- విద్యార్థులు నేర్పుతో, ఇష్టంతో కోలాటం పై నైపుణ్యాన్ని సంపాదించెదరు.

| విషయ విశ్లేషణ | ఉపాధ్యాయుని కృత్యములు | విద్యార్థి కృత్యములు | బోదనోపకరణాలు | పద్ధతి | మూల్యాంకనము |
|---|---|---|---|---|---|
| ఉన్ముఖీకరణము | | | | | |
| పూర్వజ్ఞాన పరిశీలన కోసం విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడుగడం జరుగును. | 1. ఆడ పిల్లలు ఆడే ఆట ఏమిటి?<br>2. ఆడ పిల్లలు రెండు చేతుల్లో కర్రలతో ఆడే ఆట? | పచ్చీసు, డాడి, అష్టాచెమ్మ లేకుంటే పాళి 'కోలాటం' | 'బొమ్మలు' | ప్ర<br>శ్నో | 1. కోలాటం అంటే ఏమిటి? |
| | | | కోల – కర్ర | త్త<br>ర | 2. ఎంత మంది కోలాటం ఆడవచ్చును? |
| శీర్షికా ప్రకటన :– | 'కోలాటం అంటే ఆడపిల్లలు కోలలను ధరించి ఒక గ్రూపుగా ఉండి ఆటను మొదలు పెడతారు. ఈ ఆట ఎక్కువగా తెలంగాణా ప్రాంతాంలో ప్రసిద్ధి చెందింది. కొందరు దానిని వారి సంప్రదాయ నృత్యంగా భావిస్తారు. | | కళ – కళలు<br>నృత్యం – నృత్యాలు | ప | |
| అంశము:<br>జానపదకళలు | 1. కోలాటం ఎవరు ఎక్కువ ఆడతారు?<br>2. ఈ కోలాటం ఎక్కడ ప్రసిద్ధి?<br>కోలాటం సామూహిక నాట్య కళ. ఇందులో సరి సంఖ్యగల 8,12,16,24 . మంది పాల్గొన వచ్చును. కోలాటానికి కోలలు, గజ్జెలు చాలా అవసరం. కోల పట్టుకునే చోట కొంచెం లావుగా ఉంటుంది. కోలకు రంగులు వేస్తారు. ఆట ప్రారంభానికి ముందే అందరు గుండ్రముగా నిలబడి కోలలను పూజిస్తారు. | ఆడపిల్లలు<br>తెలంగాణా ప్రాంతం | <br>కోలాటంతో స్వాగతం చెబుతున్న చిన్నారులు | ద్ధ<br>తి | 3. కోలాటం ఏ విధముగా ఆడతారు?<br>4. కోలాటం వల్ల ఏమిటి ఉపయోగం? |
| ఉపశీర్షిక<br>కొలాటం<br><br>విద్యార్థుల ప్రకాస పఠనం | 1. కోలాటంలో ఎంతమంది ఉండవచ్చును?<br>2. కోలాటంలో ఏమిటి అవసరం?<br>3. కోలలు పట్టుకునే చోటు ఎలా ఉంటుంది.<br>ప్రస్తుతం సంప్రదామ నృత్యాలు భరత నాట్యం, కూచిపూడి, మొదలైన లలిత కళలు భాగా అభివృద్ధి చెందుతున్నాయి. 'అడుగు నలగనిదే నాట్యం రక్తి కట్టదు' ఎక్కువగా ఈ రోజుల్లో సంప్రదాయ నృత్యాలకు ప్రాధాన్యత తగ్గుతుంది.<br>1. ప్రస్తుతం ఏ కళలు మరుగైపోతున్నాయి?<br>ఆట ప్రారంభానికి ముందే అందరు గుండ్రముగా నిలబడి కోలలను పూజిస్తారు. జట్టునాయకుడు లేదా నాయకురాలు పాటపాడుతుంటే | 8,12,16,24<br>కోలలు, గజ్జెలు<br>కొంచెం లావుగా<br><br>కూచిపూడి, భరతనాట్యం |  | | |

| విషయ విశ్లేషణ | ఉపాధ్యాయుని కృత్యములు | విద్యార్థి కృత్యములు | బోదనోపకరణాలు | పద్ధతి | మూల్యాంకనము |
|---|---|---|---|---|---|
| విద్యార్థుల మౌన పఠనం | మిగిలినవారు 'వంత' పాడతారు.<br>"తయ్యక తద్దిమితా, తయ్యక్కు తళాంగు తద్దిమితా." అని ముగిస్తారు.<br>కోలాటం వల్ల అనేక పురాణ గాథలు రకరకాల నృత్యాలను చేస్తూ అందరిని నవ్విస్తూ పఠనాలు అలరిస్తూ ఉంటారు. పురుషులు మాత్రమే కాదు స్త్రీలు ఎక్కువగా పాల్గొంటారు. కోలాటం ఎక్కువగా శారీరక ఆరోగ్యానికి ఆనందానికి దోహదం చేస్తుంది.<br>1. కోలాటం పూర్తి అయ్యేటప్పుడు ఏ విధంగా అంటారు?<br>2. కోలాటం దేనికి ఉపయోగం? | "తయ్యక తద్దిమితా, తయ్యక్కు తళాంగు తద్దిమితా."<br>శారీరక ఆరోగ్యానికి, ఆనందానికి అవసరం. | | ప్రశ్నోత్తర పద్ధతి | |
| విద్యార్థి - ప్రవర్తనలో మార్పు:- | కోలాటం ఆడుటకు అందరూ ముగ్గు చూపుతున్నారు ఆడుతున్నారు. | | | | |
| నియోజనం :- | 1. కోలాటంలో ఎంతమంది ఉంటారు?<br>2. కోలాటం ఏ ప్రాంతంలో ప్రసిద్ధి?<br>3. కోలాటం వల్ల ఏ ఉపయోగం ఉంది. | | | | |

# LESSON PLAN

| | | | | | |
|---|---|---|---|---|---|
| Period No | :- | 02 | Name of the Lesson | :- | జానపద కళలు (గద్యం) |
| Lesson No | :- | 07 | Sub Topic | :- | పులి వేషం |
| Unit No | :- | | Subject | :- | Telugu |
| Date | :- | | Class | :- | VI |
| Medium | :- | | EnglishMethod | :- | Question and answer method |

**సామాన్య ఉద్దేశ్యములు :-**

**విషయ జ్ఞానము** :- విద్యార్థులు జానపద కళలైన పులివేషం, కత్తిసాము, కర్ర సాము మొదలైన వేషాలవల్ల వారి వృత్తి విధానాన్ని తెలుసుకుని దాని ద్వారా జ్ఞానాన్ని పొందుదురు.

**భాషా జ్ఞానము** :- గద్యభాగమైన జానపద కళలు పాఠం నుండి విద్యార్థులు భాషను సులువుగా అర్థాలను, సంధి కారాల్యను, నానార్థాలను, సమాసాలను అర్థం చేసుకొని జ్ఞానాన్ని పొందుదురు.

**సాహిత్య జ్ఞాజనం** :- విద్యార్థులు జానపద కళలు పాఠం నుండి రకరకాలైన ఉత్సవాలను, పండుగలను, సంస్కృతీ సంప్రదాయాలను తెలుసుకుని వాటిని ఆచరిస్తూ, ఆ విధంగా నడుచుకుంటూ గౌరవ మర్యాదలను పెంచుతూ సాహిత్య జ్ఞానాన్ని కలిగి ఉందురు.

**ప్రత్యేక ఉద్దేశ్యములు :- లక్ష్యాలు - స్పష్టీకరణములు**

**జ్ఞానము** :- విద్యార్థులు జానపద కళలు పాఠం నుండి దసరా, సంక్రాంతి, జాతరలు ఉత్సవాలలో వేసే వేషాలు ఇవి అన్నియుమనో వికాసానికి సంతోషమును ఇచ్చేవి అని జ్ఞానాన్ని పొందుదురు.

**జ్ఞప్తికి తెచ్చుకొనుట** :- విద్యార్థులు ఈ పాఠం ద్వారా మన రాష్ట్రంలో వివిధ రూపాలలో ఈ జానపద కళలు ప్రదర్శింపబడుతున్నాయి అని జ్ఞప్తికి తెచ్చుకోందురు.

**అవగాహన** :- విద్యార్థులు ఈ జానపద కళలు ద్వారా అనేక నృత్యాలు, స్త్రీలకు సంబంధించిన జానపద పాటలను గూర్చి అవగాహన కలిగి ఉందురు.

**వివరించుట** :- విద్యార్థులు ఈ పాఠం ద్వారా బతుకమ్మ పాటలు, బొడ్డెమ్మ పాటలు, రాయలసీమలో జట్టు జమ్మ పాటలు వీటన్నిటిని గురించి చక్కగా వివరించెదరు.

**నైపుణ్యం** :- విద్యార్థులు కత్తిసాము, కర్ర సాము చేయుదురు.
జానపద కళా నైపుణ్యాన్ని ప్రదర్శించెదరు.

| విషయ విశ్లేషణ | ఉపాధ్యాయుని కృత్యములు | విద్యార్థి కృత్యములు | బోదనోపకరణాలు | పద్ధతి | మూల్యాంకనము |
|---|---|---|---|---|---|
| ఉన్ముఖీకరణము :- పూర్వజ్ఞాన శీలనకోసం విద్యార్థులనుకొన్ని ప్రశ్నలుఅడుగుట జరుగును. | 1. పల్లెల్లో ప్రజలు ఎటువంటి వృత్తులు చేస్తుంటారువాటిని ఏమంటారు?<br>2. జాతర్ల సమయములో వేషాలు వేస్తారు అవి ఏమిటి?<br>3. పులి వేషంతో పాటు ఇంకా ఏమి చేస్తారు? | చేతి వృత్తులు<br>జానపద కళలు<br>పులి వేషాలు<br>కర్ర సాము, కత్తి సాము<br>సాంస్కృతిక కార్యక్రమాలు | పులి వేషం<br>కర్ర సాము | ప్రశ్నోత్తర పద్ధతి | |
| శీర్షికా ప్రకటనము :- | ఈ రోజు మనము జానపద కళల్లో పులివేషం అను పాఠం చెప్పుకుందాము. | | | | |
| అంశము :- జానపద కళలు | దసరా, సంక్రాంతి జాతరలు ఉత్సవాలు సమయంలో వేసే పులివేషం కూడా జానపద కళలే. పులివేషం పెద్దవారు, చిన్నవారు అందరూ వేస్తారు. సంప్రదాయబద్ధంగా జాతరలో వేషాలు వేస్తూ అనందాన్ని కలిగింపజేస్తారు. కొన్నిసమయాలలో ప్రమాదాలకు గురి అవుతారు. దైవ నిర్ణయంగా భావిస్తారు. గౌరవ మర్యాదలతో పద్ధతులతో అన్ని కార్యాలను ఆచరిస్తారు. దేవునిని స్తుతిస్తూ కొనయాడతారు. ఆ వేషంలో ఇష్ట దైవానికి నైవేద్యాలు పెడుతూ దానిని ప్రసాదంగా తింటారు. అందరికి పంచుతూ ఆనందిస్తారు. | బాలినంత<br>బాలిన - అంత<br>అకారసంధి |  | | |
| ఉపశీర్షిక :- పులివేషం | 1. మీకు తెలిసిన పండుగల పేర్లు తెల్పుము?<br>2. పులివేషం వేస్తూ ఏమి పొందుతారు?<br>3. ఈ ఆటలు ఎందుకు వేస్తూ ఉంటారు?<br>మన రాష్ట్రంలో వివిధ రూపాలలో జానపద కళలు ప్రదర్శింప బడుతున్నాయి. కథాగానానికి సంబంధించిన వాటిలో శారద కథలు, జంగాల కథలు, ఒగ్గు కథలు మొదలైనవి.<br>1.మన రాష్ట్రంలో ఇంకా జానపద కళలు ఏమిటి?<br>బృంద నృత్యాలకు సంబంధించిన కళల్లో చెక్కభజన, బోనాలు, గరగలు, గరవయ్యలు, దప్పులు నృత్యం మొదలైనవి ప్రసిద్ధి కెక్కినవి. ఈ కళలన్నియు ఎంతో నేర్పుతో ప్రదర్శిస్తారు. నాటక రూపంలో వెలసిన కళల్లో చిరుతల రామాయణం, తూర్పు భాగవతం, చందు భాగవతం మొదలైనవి ఉన్నాయి.<br>1. గ్రూపులుగా ఉండి ఆడే కళలు ఏమిటి? | దసరా, సంక్రాంతి<br>ఆనందాన్ని<br>సంప్రదాయబద్ధంగా వస్తుంది<br>శారద, జంగం<br>ఒగ్గు కథలు<br>చెక్క భజనలు, బోనాలు, దప్పులు నృత్యం |   | | |

| విషయ విశ్లేషణ | ఉపాధ్యాయుని కృత్యములు | విద్యార్థి కృత్యములు | బోదనోపకరణాలు | పద్ధతి | మూల్యాంకనము |
|---|---|---|---|---|---|
| | 2. పురాణాలు ఏమి ప్రదర్శిస్తుంటారు? | చిరుతల రామాయణం,<br>తూర్పు భాగవతం | | | |
| విద్యార్థుల మౌన<br>పఠనం | గంగిరెద్దుల వాళ్ళూ, జంతర్ పెట్టె వాళ్ళూ, పిట్టలదొరు, కొమ్ముదాసరి,<br>బుడబుక్కల వాళ్ళూ తమ కళల ద్వారా వినోదాన్ని అందిస్తారు.<br>గంగిరెద్దుల వాళ్ళు కొంత అనుభవం కలిగేవరకు ఆటను నేర్పుతారు<br>స్త్రీలను దోవించమనికోరతారు తల ఊపేట్లు చేస్తూ నమస్కరింపజేస్తారు. | | | ప్ర<br>శ్నో<br>త్త<br>ర<br>ప<br>ద్ధ<br>తి | |
| | 1. జానపద కళలలో పల్లెలో ఎక్కువ సంక్రాంతి సమయములో | గంగిరెద్దుల వాళ్లు<br>కనిపించేది ఎవరు? | | | |
| | 2. పగటి వేష గాళ్ళు ఎవరు? | బుడబుక్కల వాళ్లు | | | |
| విద్యార్థుల ప్రకాశ<br>పఠనం | స్త్రీలకు సంబంధించిన కొన్ని జానపద పాటలను కోస్తా జిల్లాల్లో<br>పాటలు పాడుతారు. తెల్లవారుజామున లేచి తలస్నానం చేసి<br>పూజ చేసి పట్టుబట్టలు ధరించి వాకిట్లో ముగ్గు పెట్టి గొబ్బిళ్ళు పెట్టి<br>నాట్యం చేస్తూ దేవున్ని స్తుతిస్తారు. | | <br> | | |
| | 1. స్త్రీలు గొబ్బిళ్ళు పెట్టే పండుగ ఏమిటి? | సంక్రాంతి | | | |
| | తెలంగాణాలో బతుకమ్మ పాటలు ప్రసిద్ధమైనవి. ఇవి లేకుండా ఆంధ్ర<br>దేశంలో పగటి వేషగాళ్ళూ కాటికాపలవాళ్ళూ జానపద కళాకారులు<br>వారి కళా నైపుణ్యాలను | ప్రదర్శిస్తున్నారు. | | | |
| పున:శ్చరణ | మన భారతీయ సంస్కృతికి చెందిన ఈ కళలను కాపాడుదాం.<br>మనమంతా ఏదో ఒక జానపద కళలను నేర్చుకుంటే అది మనస్సుకు<br>ఆనందం కలిగిస్తుంది. | |  | | |
| | 1. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న జానపద కళలు? | పగటి వేషగాళ్ళూ<br>కత్తి సాము, కర్ర సాము | | | |
| విద్యార్థుల ప్రవర్తనలో మార్పు :- | జాతర్లలో వేసే వేషాలు విద్యార్థులు వేస్తారు. జానపద కళలు కత్తి సాము,<br>కర్ర సాము మొదలైనవి నేర్చుకుంటారు. | | | | |
| ఇంటిపని :- | 1. పులివేషం అంటే ఏమిటి?<br>2. రాయలసీమలో కోస్తాంధ్రాలో ప్రసిద్ధమైన జానపద కళలు ఏమిటి?<br>3. సంస్కృతి సంప్రదాయాలను ఎలా కాపాడు కోవాలి? | | | | |

| విషయ విశ్లేషణ | ఉపాధ్యాయుని కృత్యములు | విద్యార్థి కృత్యములు | బోదనోపకరణాలు | పద్ధతి | మూల్యాంకనము |
|---|---|---|---|---|---|
| ఉన్ముఖీకరణము | 1. మనము ఒక సమాసమును ఏ విధంగా, దేనిని | విభక్తుల ఆధారంగా | | | |
| | ఆధారంగా వ్యక్తం చేస్తుంటాము? | | | | విభక్తులను ఎలా |
| | ఈ రోజు మనం విభక్తులను తెలుసుకుందాము | | విభక్తులు | | గుర్తించవచ్చును? |
| | పదాల మధ్య సంబంధాన్ని ఏర్పరచడానికి ఉపయోగించే అక్షరాలను లేదా | | | | |
| | పదాలను విభక్తులు అంటారు. విభక్తులు 8 రకాలు ఉన్నాయి. | | | | |
| | వాటికి ప్రత్యయాలు ఉన్నాయి. | | | | |
| శీర్షికా ప్రకటన | విభక్తులు ప్రత్యయాలు | | | | |
| విభక్తులు | 1. ప్రథమా విభక్తి : డు, ము, వు, లు | | 1.రంగన్న సంతకు | | |
| | 2. ద్వితీయా విభక్తి : నిన్, నున్, లన్, కూర్చి గురించి | | వెళ్ళాడు – షష్ఠీ | | |
| | 3. తృతీయా విభక్తి : చేతన్, చేన్, తోడన్, తోన్ | | | విభక్తి అంటే | |
| | 4. చతుర్ధీ విభక్తి : కొఱకున్, కై | | | | ఏమిటి? |
| | 5. పంచమీ విభక్తి : వలనన్, కంటెన్, పట్టి, నుండి | | | | |
| | 6. షష్ఠీ విభక్తి : కిన్, కున్, యొక్క, లోన్, లోపలన్ | | 2. సంతలో కూరగాయలు | | |
| | 7. సప్తమీ విభక్తి : అందున్, నన్ | | కొన్నాదు – షష్ఠీ | | |
| | 8. సంభోధనా ప్రథమా : ఓ, ఓయి, ఓరి, ఓసి విభక్తి | | | | |
| | విభక్తి ప్రత్యయాములలోని చివరి న కారపు పొల్లును విడిచి | | 3. తన కూతురుకు రిబ్బన్లు | | |
| | పెట్టి చదువవచ్చును. విభక్తులలో మీరు ఒక పేరులో ఏ విధంగా | | కొన్నాదు – షష్ఠీ | | |
| | విభక్తులు వచ్చినవో గమనించండి. మీరు చెప్పగలగాలి. చివర ఏమి | | | | |
| | 1. భారతదేశంహిమాలయాల ---- పుట్టినిల్లు? | కు – షష్ఠీ విభక్తి | | | విభక్తులను ఏవిధంగా |
| | 2. మన దేశం ఇతర దేశాల ------- గొప్పది? | కంటె – పంచమి విభక్తి | | | వదల వచ్చును? |
| | 3. రాజులేని రాజ్యం ------- క్రమశిక్షణ ఉండదు? | లో – షష్ఠీ విభక్తి | | | |
| | ప్రతి వాక్యలలోనూ విభక్తులు లేనిదే వాక్య నిర్మాణం సంపూర్తి కాదు. | “ ఒక రోజు అడవిలో ఓ | | ప్ర | |
| | విభక్తి ప్రత్యయాలను నిత్యము మన మాటలలో ఉపయోగిస్తూనే ఉంటాము. | కుందేలు కునుకు తీస్తుంది | . | శ్నో | |
| పునశ్చరణ | మీరు సొంతగా ఒక వాక్యాన్ని వ్రాసి దానిలో విభక్తి ప్రత్యయాన్ని గుర్తించండి. | దానిని ఒక సింహం చూసింది | | త్త | |
| | 1. చెట్టు తొర్ర లో ముసలి గద్ద నివసిస్తూ ఉండేది. | సింహం కుందేలును తిందాము | | ర | |

| విషయ విశ్లేషణ | ఉపాధ్యాయుని కృత్యములు | విద్యార్థి కృత్యములు | బోదనోపకరణాలు | పద్ధతి | మూల్యాంకనము |
|---|---|---|---|---|---|
| | 2. ముసలితనం వల్ల దాని గోళ్ళు కూడా పాడైపోయాయి.<br><br>3. ఆ శబ్ధానికి గద్ద మేల్కొన్నది.<br>లో - షష్ఠి విభక్తి<br>వల్ల - పంచమి విభక్తి<br>కి - షష్ఠి విభక్తి<br><br>విద్యార్థులు ప్రత్యయము లేనిదే వాక్యనిర్మాణం జరగదని తెలుసుకున్నారు.<br>నియోజనం :- విభక్తులు ఎన్ని? అవి ఏవి? | అనుకుంది. అంతలో అక్కడికి ఒక జింక వచ్చింది. కుందేలు కంటె జింక పెద్దది".<br><br>2. బుర్ర కథను డక్కీ కథ అని పిలుస్తారు. (ద్వితీయ) | 1. తొలుబొమ్మ లాటలను రాత్రి వేళలో ప్రదర్మిస్తారు ద్వితీయ | ప<br>ద్ధ<br>తి | విభక్తులు ఎన్ని ఉంటాయి. |

## Assignment -I

**1.జానపద కళలు పాఠం నుండి తోలుబొమ్మలాటను గూర్చి వ్రాయుము?**

**2. యక్షగానం అంటే ఏమిటి?**

## ASSIGNMENT -II

**1. జానపద కళలు - బుర్ర కథను ఏ విధముగా ప్రదర్శించెదరు?**

**2. కోలాటం, హరికథ వంటి కథల ఆటలను గూర్చి వివరింపుము?**